ప్రజాశక్తి

ఆదివారం 23 జూన్ 2024 — 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు; పరామర్శిస్తున్న డైరెక్టర్ పద్మావతి

అతిసార విజృంభణ

● పెరిగిన మృతులు ● మరో 14 మంది ఆస్పత్రుల్లో చేరిక ● 40కి చేరిన బాధితులు

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార అదుపులోకి రాకపోవడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. శనివారం మరో ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఒక్కరోజులోనే మరో 14 మంది ఆస్పత్రిలో చేరడంతో అతిసార బాధితుల సంఖ్య 40కి చేరింది. వీరంతా జగ్గయ్యపేట, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలతోపాటు వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట మండలం వేదాద్రికి చెందిన పసుమర్తి సత్యవతి (70) శుక్రవారం విజయవాడ ఆస్పత్రిలో మృతిచెందింది. అలాగే జగ్గయ్యపేట మండలం చిల్లకల్లుకి చెందిన తోటపల్లి వెంకటేశ్వర్లు (75) గురువారం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామానికి చెందిన గుగులోతు జుమ్మా (65) శనివారం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మరణించింది. దీంతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు పద్మావతి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. రోగుల పరిస్థితిని, అతిసార వ్యాప్తికి గల కారణాలను ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆర్యోగ శాఖాధికారి ఎం.సుహాసినిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను శనివారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య కలిసి అతిసారపై చర్చించారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, చిల్లకల్లు, జయంతిపురం, అనుమంచిపల్లి గ్రామాల్లో వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న పలువురు రోగులు జగ్గయ్యపేట పట్టణంలోని గాంధీ, వెంకట సన్నీ, ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ముగ్గురు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోనూ, మరికొంత మంది వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ చికిత్స పొందుతున్నారు.

(పూర్తి వివరాలు మెయిన్, లోపలి పేజీల్లో)

నూతన కలెక్టర్‌గా సృజన



ఎస్.డిల్లీరావు జిఎడికి రిపోర్టు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా డాక్టర్ గుమ్మళ్ల సృజన నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ ఎస్.డిల్లీరావు జిఎడికి రిపోర్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. డిల్లీరావు స్థానంలో నూతన కలెక్టర్‌గా డాక్టర్ జి.సృజనను నియమించారు. కర్నూలు జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఆమె గతంలో విజయవాడ సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత ఆమె కర్నూలు జిల్లాకు మొట్టదటగా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. 2013 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె కలెక్టర్‌గా తొలి పోసింగ్ కర్నూలే. ఆమె తండ్రి బలరామయ్య 2008లో కర్నూలు కలెక్టర్‌గా పనిచేశారు. గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ఆమె మంచిపేరు సంపాదించుకున్నారు. కరోనా మొదటి వేవ్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందు 2020 ఏప్రిల్‌లో ఆమె పండింటి బిడ్డకు జన్మనించారు. బిడ్డ పుట్టి నెల రోజులే అయినా బిడ్డను భర్త, తల్లికి అప్పగించి తను విధులకు హాజరయ్యారు. విశాఖపట్నంలో కరోనా నియంత్రణకు తీవ్రంగా శ్రమించి అందరి మన్ననలు పొందారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ప్రజలకు నిత్యావసరాలు అందించడంలో కీలకపాత్ర పోషించి మంచి అధికారిగా పేరు పొందారు. అనంతరం ఆమె 2021 అక్టోబర్‌లో పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. అనంతరం జిల్లాల విభజన అనంతరం కర్నూలు కలెక్టర్‌గా నియమితులయ్యారు. బదిలీపై వెళుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు...2022 ఏప్రిల్ 4న ఎన్‌టిఆర్ జిల్లా మొట్టమొదటి కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన ఇక్కడ రెండేళ్లకుపైగా పనిచేసి అందరి మన్ననలు పొందారు. సాధారణ ప్రజలు సైతం ఆయనను నేరుగా కలుసుకునే అవకాశం కల్పించి అభినందనలు అందుకున్నారు.

డిల్లీరావుకు జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - విజయవాడ : మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అత్యుత్తమ పనితీరు కనబరచడం, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్త కార్యాచరణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలుచేయడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక దష్టిపెట్టిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు తాజాగా కలెక్టర్ డిల్లీరావుకు కమిషన్ నుంచి సమాచారం అందింది. దీంతో ఈనెల 30న తేదీన న్యూఢిల్లీలో ఆయన ప్రశంసాపత్రం, అవార్డును అందుకోనున్నారు.

వెహికల్ ఫైనాన్స్ రంగం అభివద్ధికి సహకారం : మంత్రి కొల్లు



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వెహికల్ ఫైనాన్స్ రంగం అభివద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు పోర్టు నిర్మాణం ద్వారా ట్రాన్స్‌పోర్టు రంగం అభివద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని ఎంజి రోడ్డు మురళీఫార్చ్యూన్ హోటల్‌లో ది కృష్ణా డిస్ట్రిక్ ఆటో ఫైనాన్సియర్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఉమేష్, జి.రేవంకర్, శ్రీరామ్ ఫైనాన్స్ ఎమ్‌డి చక్రవర్తి, ఎఫ్ఐహెచ్‌పిఎ ఛైర్మన్ పూర్ణచంద్రరావు, అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి కొల్లు ముఖ్య అతిథులు, అసోయేసన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఆటో ఫైనాన్స్, రవాణ రంగం ప్రతినిధులతోపాటు అసోసియేషన్ కార్యదర్శి నాగార్జున, జీజేసి కమిటీ ఛైర్మన్ వీజీకే ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు ఏపి, కృష్ణాజల్లా లారీ యాజమానుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



లేపాక్షి ఎంపోరియంను పరిశీలిస్తున్న మంత్రి సవిత

లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవం : మంత్రి సవిత

ప్రజాశక్తి - విజయవాడ : నిర్లక్ష్యానికి గురైన లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో దేశవిదేశాలలో షోరూంలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ నందు గల లేపాక్షి ఎంపోరియంను శనివారం ఆమె సందర్శించి కళాకతులను పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు.

వివి ప్రసాద్‌కు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువచేయడంలో సమాచార శాఖది కీలకపాత్రని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వీవీ ప్రసాద్‌కు ఆ శాఖ అధికారులు ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ నేపథ్యంలో వీవీ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి పాల్గొన్నారు.



కలెక్టర్ డిల్లీరావును కలిసిన వివి ప్రసాద్, పక్కన డిపిఆర్‌ఒ ఎస్.వి.మోహనరావు

1 నుండి టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : జూలై 1వ తేదీ నుండి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల కొత్త బ్యాచ్‌లు ప్రారంభమవుతాయని మహిళా శిక్షణా విభాగం బాధ్యులు పి.విజయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, బ్యూటీషియన్ వంటి కోర్సుల్లో మహిళలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు జూన్ 30వ తేదీలోపు విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9490098021లో సంప్రదించాలని కోరారు.

సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం ఎన్టీఆర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు శనివారం విజయవాడ అమరావతి బాలోత్సవ భవనంలో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ తరగతుల్లో మొదటి రోజున 'ప్రజాపంథా అమలు' అన్న అంశాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు బోధించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ప్రిన్సిపాల్‌కు వ్యవహరిస్తున్నారు.

మంత్రి ఇలాకాలో ఉద్యోగ సంఘ నాయకుడు పైరవీలు ?

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : నూతన ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా పూర్తి కాలేదు. అప్పుడే కొంతమంది పైరవీలకు తెరలేపారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల వద్ద వారికి ఎటువంటి ప్రాధాన్యతా లేకపోయినా అంతా తామే అన్నట్లు కొందరు చిత్రీకరించుకోవడం ఉద్యోగ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఓ సంఘానికి రాష్ట్ర నాయకుడుగా చెప్పుకుంటున్న సదరు ఉద్యోగి ప్రస్తుతం ఇలాంటి పైరవీలకు తెరలేపాడు. "రెవెన్యూ శాఖలో ఉద్యోగులు ఎక్కడకి బదిలీ కావాలో చెప్పండి ..నేను ఎలా చెబితే అలా.. ఏది చెబితే అది మంత్రి గారు చేస్తారు.. రండి ఎవరెవరికి ఎక్కడెక్కడ పోస్టులు కావాలో చెప్పండి" అంటూ జిల్లా కేంద్రంలో రెవెన్యూ శాఖ ఉద్యోగ సంఘ నాయకుడుగా చెప్పుకుంటున్న ఓ ఉద్యోగి పైరవీలకు దిగినట్లు తెలిసింది. విఆర్‌ఒ స్థాయి నుండి తహాశీల్దారు స్థాయి అధికారి వరకు అందరికీ ఫోన్లు చేసి అడగడం ఆయా ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 28 of 2023

Betwen:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kakinada Branch, Represented by its Foreman/ Branch Manager Mr. Pepakayala Veera Venkata Satyanarayana, S/o. Suribabu ***...Disputant***

AND

Y.Krishna Murthy and Others ***...Opponents***

Opp-1: Yarlagadda Krishna Murthy, S/o. Y.Seetharamaiah, Business, R/o. D.No. 54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.

Opp-2: Yarlagadda Sugunamani, W/o. Y.Krishna Murthy, Business, D.No. 54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 17,63,309/- లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1వ మరియు 2వ అపోనెంట్స్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 06-7-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

By Ordered of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 29 of 2023

Betwen:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kakinada Branch, Represented by its Foreman/ Branch Manager Mr. Pepakayala Veera Venkata Satyanarayana, S/o. Suribabu ***...Disputant***

AND

Y.Krishna Murthy and Others ***...Opponents***

Opp-1: Yarlagadda Krishna Murthy, S/o. Y.Seetharamaiah, Business, R/o. D.No. 54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.

Opp-2: Yarlagadda Sugunamani, W/o. Y.Krishna Murthy, Business, D.No. 54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 17,63,309/- లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1వ మరియు 2వ అపోనెంట్స్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 06-7-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

By Ordered of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

NAME CHANGE

I, Narreddi Rama Krishna, S/o Venkateswara Rao R/o D.No.41-1/15-25, Bapanaiah Nagar, Krishnalanka Vijayawada, NTR dt. A.P India-520013. have changed my name from NARREDDI RAMA KRISHNA TO NARREDDY RAMAKRISHNA an vide affidavit dated 22-06-2024 before Notary.

సర్టిఫికెట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం లోని ఆదాం పురం గ్రామ కాపురస్తురాలైన బండ్లమూడి సౌమ్య. S/o సురేష్ బాబు. ఈనెల 15వ తేదీన 10 వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ నిమిత్తం మైలవరం సెంటర్ కు వెళుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయాయి. ఎంత వెతికిన కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ చిరునామాకు తెలుపగలరు. సర్టిఫికెట్లు అందజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

బండ్లమూడి సౌమ్య s/o సురేష్ బాబు.
ఆదాంపురం, మైలవరం,
డోర్ నంబర్.5-12,ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెంబర్ 9493610160.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.248/2023
ఇన్ ఓ.ఎస్.నెం.111/2021

బిట్వీన్
కొలకలూరి జెస్సీ జాస్మిన్, తండ్రి: జోసఫ్ జడ్సన్, భర్త: జె.నోబెల్ రాజ్‌కుమార్, హిందువు, జైన్, వయస్సు 51 సం॥లు, సెకండరీ గ్రేడ్ టీచర్, సిబిఎమ్ కేస్ట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్, వుయ్యూరు విలేజ్ & మండలం, కృష్ణాజిల్లా ..... పిటీషనర్/ప్రతివాది

మరియు

తాళ్ళ సత్యనారాయణ రెడ్డి, S/o. వెంకట కొండా రెడ్డి అలియాస్ వెంకట కొంగా రెడ్డి, హిందువు, వయస్సు 52 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 11-149-బి, గాంధీ బొమ్మ వీధి, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణాజిల్లా. ..... రెస్పాండెంట్/వాది

పై నెంబరు గల పిటిషన్లో రెస్పాండెంటు/ వాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు మరియు సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.04-07-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 04-07-2024

ఇట్లు
రావూరి రవి కుమార్,
అడ్వకేట్,
గుడివాడ. **గుడివాడ, కృష్ణాజిల్లా.**
తేదీ:22-06-2024. **సెల్ : 99851 17543**

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.249/2023
ఇన్ ఓ.ఎస్.నెం.111/2021

బిట్వీన్
కొలకలూరి జెస్సీ జాస్మిన్, తండ్రి: జోసఫ్ జడ్సన్, భర్త: జె.నోబెల్ రాజ్‌కుమార్, హిందువు, జైన్, వయస్సు 51 సం॥లు, సెకండరీ గ్రేడ్ టీచర్, సిబిఎమ్ కేస్ట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్, వుయ్యూరు విలేజ్ & మండలం, కృష్ణాజిల్లా ....పిటీషనర్/ప్రతివాది

మరియు

తాళ్ళ సత్యనారాయణ రెడ్డి, S/o. వెంకట కొండా రెడ్డి అలియాస్ వెంకట కొంగా రెడ్డి, హిందువు, వయస్సు 52 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 11-149-బి, గాంధీ బొమ్మ వీధి, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణాజిల్లా. ..... రెస్పాండెంట్/వాది

పై నెంబరు గల పిటిషన్లో రెస్టాండెంటు/ వాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు మరియు సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.04-07-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 04-07-2024

ఇట్లు
రావూరి రవి కుమార్,
అడ్వకేట్,
గుడివాడ. **గుడివాడ, కృష్ణాజిల్లా.**
తేదీ:22-06-2024. **సెల్ : 99851 17543**

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) MOVVA
O.S. NO. 92/2021

Between :
Indian Bank Movva represented by its Branch Manager, Movva ... Plaintiff
Vs
Koppula Bujji and another ... Defendents
To,
D1 : Koppula Bujji, W/o Babu Rao, Hindu, aged about 47 years, Properties, R/o D.no. 5-7, Chinamuthevi Village, Movva Mandal, Krishna dist.

పై నెంబరు దావాను ఇందలి వాది అయిన బ్యాంక్ వారు ప్రతివాదిపై లోన్ బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. దావాలోని మొదటి ప్రతివాది హాజరు నిమిత్తం ది. 25-6-2024వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి ప్రతివాది ది. 25-6-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గాని, మీ తరఫు లాయరు ద్వారా గానీ హాజరయి మీకు గల అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 25-6-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
మొవ్వ **న్యాయవాది, అవనిగడ్డ.**
ది.18-6-2024 **సెల్ : 99499 88835.**

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) MOVVA
O.S. NO. 90/2021

Between :
Indian Bank Movva represented by its Branch Manager, Movva ... Plaintiff
Vs
Adapala Koteswara Rao and another ..... Defendents
To,
D1 : Adapala Koteswara Rao, S/o Rama Rao, Hindu, aged about 32 years, Properties, R/o D.No. 1-60, Chinamuthevi Village, Movva Mandal, Krishna District.

పై నెంబరు దావాను ఇందలి వాది అయిన బ్యాంక్ వారు ప్రతివాదిపై లోన్ బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసియున్నారు. దావాలోని మొదటి ప్రతివాది హాజరు నిమిత్తం ది. 25-6-2024వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి ప్రతివాది ది. 25-6-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గాని, మీ తరఫు లాయరు ద్వారా గానీ హాజరయి మీకు గల అభ్యంతరములు తెలియజేసుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 25-6-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
మొవ్వ **న్యాయవాది, అవనిగడ్డ.**
ది.18-6-2024 **సెల్ : 99499 88835.**

ప్రకటన

నా క్లయింటు ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ శివారు అనాసాగరం కాపురస్తుడు మెల్లెంపూడి వాసుబాబు గారి కుమారుడు మెల్లెంపూడి సత్యా వెంకట సాయి గారి సంజాయిషీ పొంది తెలియ చేయునది ఏమనగా.

నా క్లయింటు ది. 07.09.2022 న విక్రయ దస్తావేజు నెం. 6400/2022 దాఖల ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ శివారు అనాసాగరం గ్రామం తాలూకు ఆర్. యెస్. నెం. 440/1A లో 27 చ.గ. స్థలములో పాత డోర్ నెం. 39-592, కొత్త డోర్ నెం. 39-352/1, అస్సెస్సమెంట్ నెం. 114011805 రుగా గల దక్షిణ భాగం ఆర్.సి.సి. డాబా ఇంటిని మెల్లెంపూడి జగన్నాధరావు మరియి ముగ్గురు వద్ద కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించు చున్నరు. సదరు విక్రయ దస్తావేజు కు లింకు దస్తావేజులలో ఒకటైన పార్టిషన్ దస్తావేజు నెం. 4732/2016 పోయినది. పోయిన దస్తావేజు పై ఎవరికైనా, ఏవిధమైన అభ్యంతరములు, క్లయములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 7 రోజులలోపు వ్రాతపూర్వకముగా ఈ క్రింది అడ్రెస్ కు తెలియ చేయ వలెనని, గడువు లోపల ఎటువంటి క్లయములు తెలియచేయనిచో నిప్పేచి ఆస్తిగా భావించివలసి వచ్చు చున్నది. గడువు అనంతరం వచ్చు ఆక్షేపణలు, వగైరాలు నా క్లయింటు హక్కులను బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ శివారు అనాసాగరం గ్రామం తాలూకు ఆర్. యెస్. నెం. 440/1 లో 27 చ.గ. స్థలములో పాత డోర్ నెం. 39-592, కొత్త డోర్ నెం. 39-352/1, అస్సెస్స మెంట్ నెం. 1145011805 రుగా గల దక్షిణ భాగం ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు: తూర్పు: బజారు, దక్షిణం: జయింటు దారి. పడమర: మెల్లెంపూడి వరదరాజు గారి ఆస్తి, ఉత్తరం: మెల్లెంపూడి మాధవి గారిచే మెల్లెంపూడి సత్యా వెంకట్ సాయి గారు రిజస్టరు పొందుచున్న ఆస్తి

రాయపూడి శ్రీనివాసరావు,
న్యాయవాది - నోటరి,
జగ్గయ్యపేట.
సెల్ నెం. **9848412620**

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం. 4/2024

బిట్వీన్
కొడాలి రవికుమార్, S/o. డేనియేల్, హిందువు, వయస్సు 63 సం॥లు, అడ్వకేట్, జేమ్స్ పేట, హేమ్లెట్ ఆఫ్ విన్నకోట, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా ..... పిటిషనర్

మరియు

1. మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్, పామర్రు, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
2. కొడాలి సుశీల, తండ్రి: రవి కుమార్, వయస్సు 32 సం॥లు, డోర్ నెం.32-82, సాయి నగర్, పామర్రు గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
3. కలపాల మౌనిక, భర్త: సుబ్బారావు, వయస్సు 30 సం॥ లు, డోర్ నెం.4-91, గాంధీ ఆశ్రమం, కొమరవోలు గ్రామం, కొమరవోలు మండలం, కృష్ణాజిల్లా ..... రెస్పాండెంట్స్

పై నెంబరు గల ఎస్.ఓ.పి.లో పిటిషనరుకు భార్య, 2, 3 రెస్పాండెంట్లకు తల్లి గారు అయిన మద్దాలి హేమలతగారు ది.11-12-2021వ తేదీన ఇంటెస్టేట్‌గా చనిపోయినారు. పై నెంబరు కేసులోని 1వ రెస్టాండెంటును ఫ్యామిలీ పెన్షన్ కోరగా అందుకు 1వ రెస్టాండెంటు నిరాకరించినందున ఫ్యామిలీ పెన్షన్ క్లెయిమ్ చేయుట కొరకు పిటిషనరు సక్సెషన్ సర్టిఫికెట్ నిమత్తం పై నెంబరు కేసు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.24-07-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక పై నెంబరు గల ఎస్.ఓ.పి.లో రెస్పాండెంట్కు గాని మరెవరికైనను అభ్యంతరములు వున్న యెడల వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 24-07-2024

ఇట్లు,
రావూరి రవి కుమార్
అడ్వకేట్, గుడివాడ.
సెల్ నెం. **9985117543**

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం. 5 / 2024

1. కొడాలి సుజాత, భర్త: (లేటు) ప్రభుదాస్, హిందువు, వయస్సు 44 సం॥లు, గృహిణి, నివాసం: డోర్ నెం.12-105, పృథ్వీ స్ట్రీట్, గుడివాడ, కృష్ణాజిల్లా,
2. కొడాలి జాన్ రికెట్స్, 8/0.(లేటు) ప్రభుదాస్, హిందువు, వయస్సు 19 సం॥లు, విద్యార్థి, నివాసం: డోర్ నెం.12-105, పృథ్వీ స్ట్రీట్, గుడివాడ, కృష్ణాజిల్లా.
3. కొడాలి జాన్ విలియం, 8/0.(లేటు) ప్రభుదాస్, హిందువు, వయస్సు 15 సం॥లు, విద్యార్థి, నివాసం: డోర్ నెం. 12-105, పృథ్వీ స్ట్రీట్, గుడివాడ, కృష్ణాజిల్లా, (మైనర్ అయినందున గార్డియన్ తల్లి 1వ పిటిషనర్ కొడాలి సుజాత, భర్త: (లేటు) ప్రభుదాస్, హిందువు, వయస్సు 44 సం॥లు, గృహిణి, నివాసం: డోర్ నెం.12-105, పృథ్వీ స్ట్రీట్, గుడివాడ, కృష్ణాజిల్లా.
4. కొడాలి సుశీల, భర్త: (లేటు) ఇమ్మాన్యుయేల్, హిందువు, వయస్సు 62 సం॥లు, నివాసం: డోర్ నెం.12-105, పృథ్వీ స్ట్రీట్, గుడివాడ, కృష్ణాజిల్లా. .... పిటిషనర్స్

మరియు

చోళమండలం ఎమ్‌ఎస్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, డోర్ నెం. 40-1-48/1, ఎయిర్టెల్ బిల్డింగ్ & స్వీట్ మ్యాజిక్ ఎదురుగా, శ్రీరామ నగర్, లబ్బీపేట, ఎమ్.జి.రోడ్, విజయవాడ - 520 010. .... రెస్పాండెంట్

పై నెంబరు గల ఎస్.ఓ.పి.లో 1వ పిటిషనరుకు భర్తగారు, 2,3 పిటిషనర్లకు తండ్రి గారు మరియు 4వ పిటిషనర్కు కుమారుడు అయిన (లేటు) కొడాలి ప్రభుదాస్‌గారు ది.23-12-2020వ తేదీన ఇంటెస్టేట్‌గా చనిపోయినారు. పై నెంబరు కేసులోని రెస్టాండెంటు మీద ఇన్సూరెన్సు క్లెయిమ్ నిమిత్తం పిటిషను దాఖలు చేయగా సదరు రెస్పాండెంటు కంపెనీ వారు సక్సెషన్ సర్టిఫికెట్ కోరగా సదరు ఇన్సూరెన్సు క్లెయిమ్ ఎమౌంటు రాబట్టుకొనుటకు పిటిషనర్లు సక్సెషన్ సర్టిఫికెట్ నిమత్తం పై నెంబరు కేసు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.19-07-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక పై నెంబరు గల ఎస్.ఓ.పి.లో రెస్పాండెంటుకు గాని మరెవరికైనను అభ్యంతరములు వున్న యెడల వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥ లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుసుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 19-07-2024

ఇట్లు
ఐ.మురళీకృష్ణధర్,
రావూరి రవికుమార్
అడ్వకేట్స్, గుడివాడ.
సెల్ నెం. **9985117543**

1 నుండి 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్ : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : అతిసార నియంత్రణ కోసం జిల్లాలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలలపాటు 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' నిర్వహణకు కార్యాచరణ రూపొందించి, పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ శనివారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కాలుష్యం కారణంగా డయేరియా బారిన పడే అవకాశం ఉందన్నారు. కావున తాగునీరు కలుషితం కాకుండా గ్రామాల్లో పట్టణాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా తనిఖీ చేసి, క్లీనింగ్ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్ చేసినట్లు చుట్టుపక్కల వారితో సంతకం తీసుకొని వారి ఫోన్ నెంబర్ నమోదు చేయాలని, ఇందుకోసం రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తాను స్వయంగా ర్యాండంగా తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలిస్తామన్నారు.క్లీన్ చేశాక ట్యాంకులపై సరైన మూతతో మూసి ఉంచాలని, లేనియెడల బల్లి, పురుగులు వంటివి ట్యాంక్ లో పడి, మనకు తెలియ కుండానే తాగునీరు కలుషితం అవుతుందన్నారు. తాగు నీటిని సరైన విధంగా క్లోరినేషన్ చేయాలని, ఇది చాలా ప్రాముఖ్యం అన్నారు. నీటి శాంపుల్స్ పరీక్షలు జరపాలన్నారు. వాటిని బయోలాజికల్ ఎనాలసిస్ తప్పని సరిగా, ఎక్కువసార్లు చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో వార్డు సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీలు, గ్రామాల్లో వార్డు సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్లు వారి పరిధిలోని పైపులైనులన్నీ తనిఖీ చేసి, లీకేజీలు ఉంటే అరికట్టి, మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు సంతకం చేసిన సర్టిఫికెట్ లు సమర్పించాలని, వారు వాటిని జిల్లా అధికారులకు పంపాలన్నారు. ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్లలో కూడా నీటి పరీక్షలు జరపాలన్నారు. చేతులు శుభ్రం చేసుకోవడం, పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వంట సిద్ధం చేసే ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలనిలి ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే, వెంటనే ఆ విషయం ఆయా పంచాయతీ కార్యదర్శులు లేదా ఎంపీడీవో లేదా మున్సిపల్ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, డిపిఓ నాగేశ్వర నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు బాలసుబ్రమణ్యం పి. వెంకటేశ్వరరావు, కే వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు .

రోడ్లపై డ్రైనేజీ నీరును తొలగించండి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందజేయడం ఎటువంటి అలసత్వం చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బస్టాండు, కొత్తి బొమ్మ సెంటర్ల వద్ద నూతన డ్రైనేజీ పనులు వల్ల మురుగు నీరు రోడ్ల మీదకు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. సదరు విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో ఫోనులో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనుల శరవేగంగా జరగడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయని, వాటి విషయంలో మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు.

అన్నదానం నిర్వహించడం అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : యువతకు ఉద్యోగాలు, రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు నియోజకవర్గ యువ నాయకులు మండ లి వెంకట్ రామ్ హామీ ఇచ్చారు. గరికపాటి రామ్ వివేక్ మిత్ర బందం ఆధ్వర్యంలో 50 వారాలుగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వెంకట్ రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రాం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పనకు కషి చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పేదలకు ప్రతి శనివారం అన్నదానం చేస్తున్న రామ్ వివేక్ చింటూ అవినాష్ మిత్రబందాన్ని ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్, చెన్నగిరి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర పాల్గొన్నారు

స్పీకర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకాయల అయ్యన్న పాత్రుడు కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి వెంకటబాబూ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో శనివారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా మట్లాడు తూ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో అయ్యన్నపాత్రుడు మచ్చలేని నాయకుడన్నారు. విజయా డైరీ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరా మయ్య, ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏజెర్ల వినో. ద్రాజ, సగరసాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మైనారిటీసెల్ రాష్ట్ర కార్య దర్శి అజ్మతుల్లా తదితరులు అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి శ్రీకాకుళం సెక్టార్లోని పాపవినాశనం గ్రామపంచాయతీలో ఐదు సంవత్సరాలు నిండి అంగన్వాడీలో ప్రీ ప్రైమరీ విద్య పూర్తి చేసుకున్నటువంటి చిన్నారులకు శనివారం గ్రాడ్యుయే షన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.మేరీ, గ్రామసర్పంచ్ కుంపటి అనిత, ఎంపిపి పాఠశాల హెచ్ఎం కె.ఎస్.వి.ఎన్.లక్ష్మీ, జిఎం.ఎస్.కె, జి.అంకల, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని కవుతరం గ్రామ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇ. వాణి ఆధ్వర్యంలో మన అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు పౌష్టికాహారంతో పాటు క్రమశిక్షణ అలవాటు చేస్తామని తెలిపారు. పిల్లలను అంగన్వాడీలో చేర్చడం ద్వారా శారీరక మానసిక పెరుగుదల జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు రజిని, టి నాగమణి ,కెనాగమణి, చాముండేశ్వరి, కుమారి, రాజకుమారి, మంగయమ్మ, తల్లులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని అలీనాకీపాలెం అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అందరూ అంగన్వాడి విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అలీనాకీపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్జా అబుల్అలీ. షబానా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** బొడ్డపాడు, చినపులపాక గ్రామాలలో శనివారం అంగన్వాడీ పిలుస్తోంది.. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి మూడే శివశంకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటపాటలతో చిన్నారులకు విద్యను బోధించే అంగన్వాడీల పట్ల తల్లిదండ్రులు ఆసక్తి చూపించి తమ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన కోరారు. సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ కార్యకర్తలు భాను, సుధా, పాఠశాలల హెచ్ఎం జయరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని వెంకటప్రగడ, దూళ్ళవానిగూడెం గ్రామాలల్లో మన అంగన్వాడీ పిలుస్తుంది, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ ఎం శివనాగమణి అరుణ కుమారిలు మాట్లాడుతూ అంగన్వాడీలలో మంచి విద్యా బోధన ఉంటుందని, పిల్లల భవిష్యత్తు అంగన్వాడిలోనే పురోగతి అన్నారు. సర్పంచులు ప్రత్తిపాటి అశ్వర్ధన్ రావు, అప్పికట్ల ఆశాజ్యోతి , ఏ ఎన్ ఎం లు, సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తల్లులు పాల్గొన్నారు.



ఘంటసాల మండలంలో...



పమిడిముక్కల మండలంలో...



పెదపారుపూడి





అనారోగ్యంతో సిపిఎం సీనియర్ సభ్యుడి మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : సిపిఎం సీనియర్ సభ్యులు పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కామ్రేడ్ వల్లూరు ఏసుబాబు (74) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, వంగపండు సింహాచలం, మండల పార్టీ నాయకులు డొంకాడ శ్రీనివాసరావు, సలీం, గ్రామ పార్టీ నాయకులు శ్రీకాకోళపు వెంకటేశ్వరరావు, శ్రీకాకోళపు భాస్కర రావు, జంపన పోతురాజు, ఆనందరావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఏసుబాబు గత మూడు దశాబ్దాలుగా పార్టీ సభ్యుడు గా గ్రామంలో జరిగిన కూలి పోరాటాలు, కౌలు రైతు ఉద్యమాల్లో కీలకంగా ఉండేవారని పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. అదేవిధంగా పిఎసిఎస్ డైరెక్టర్ గా ప్రతి రైతుకు ఋణం అందేవిధంగా కీలక భూమిక పోషించారు అని అన్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు అల్లుళ్ళు, కుమార్డు ఉన్నారు. వీరంతా సిపిఎం అభిమానులు గా ఉన్నారు.



సెల్‌ఫోన్లు అందిస్తున్న పోలీసులు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన సెల్ ఫోన్లను తిరిగి పోగొట్టుకున్న వారికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్.ఐ బి.వెంకటేశ్వర్లు విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా పోయిన సెల్‌ఫోన్ల వివరాలను సేకరించి పోలీసు సాంకేతిక విధానం ద్వారా పోయిన సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేయడం జరిగిందన్నారు. సుమారు రూ.1లక్ష విలువ చేసే సెల్ పోన్లులను పోగొట్టుకున్న వారికి అందజేశామన్నారు. రైల్లో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, సెల్‌ఫోన్లు చార్జింగ్ పెట్టి నిద్రపోతున్న సమయంలో తరచుగా ఈ సెల్ఫోన్ దొంగతనాలు జరుగుతాయన్నారు. వాటిని అరికట్టడానికి ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతారాయం

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ మర్మమతుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలలో అంతరాయం జరుగుతుందని విద్యుత్ ఇంజనీర్ టి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం స్థానిక ఆటోనగర్, ఆర్టిసి కాలనీ, బ్యాంక్‌కాలనీ, చౌదరిపేట, లక్ష్మీనగర్‌కాలనీలలో విద్యుత్ మర్మమత్తులు నిర్వహిస్తునట్లు, ఈ ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యహ్ణం 12గంటల వరకు విద్యుత్ సరఫర అంతారాయం కల్గుతుందన్నారు.

అతిసార విజృంభణ



ఆస్పత్రిలో పరిస్థితిని తెలుసుకుంటున్న కలెక్టర్ డిల్లీరావు



మెడికల్ క్యాంపులో వైద్య సిబ్బంది



వీధుల్లో బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యం



కలుషితమైన బావిలోని నీరు



షేర్ మహ్మద్‌పేట పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం బృందం



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను కలిసి మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార అదుపులోకి రాకపోవడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. శనివారం మరో ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఒక్కరోజులోనే మరో 14 మంది ఆస్పత్రిలో చేరడంతో అతిసార బాధితుల సంఖ్య 40కి చేరింది. వీరంతా జగ్గయ్యపేట, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలతోపాటు వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

షేర్ మహమ్మద్ పేటను సందర్శించిన జెసి సంపత్ కుమార్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డయేరియా కేసుల పర్యవేక్షణాధికారి, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ శనివారం పట్టణం మరియు మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డయేరియా కేసులు ప్రభలుతున్న నేపధ్యంలో తనిఖీ చేశారు. ఆహార తనిఖీలో భాగంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు జగ్గయ్యపేట పట్టణంలో రోడ్డు మార్జిన్లలో, తోపుడు బండ్లపై, మార్కెట్లలో హోటళ్ళు, జ్యూస్ పాయింట్లు, పానీపూరి, చికెన్, మటన్, చేపల మార్కెట్లలో అమ్మకాలను సీజనల్ వ్యాధులు అదుపులోనికి వచ్చే వరకు పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. డ్రైనేజిలకు దగ్గరలో ఉన్న అర్ఓ ప్లాంట్లను నిర్వహించేవారు వాటర్ క్యాన్‌లను బ్లీచింగ్‌తో ఎప్పటికప్పుడు శుభ్రపరచి సరఫరా చేయాలని లేనిపక్షంలో సంబంధిత వాటర్ ప్లాంట్‌ను నిలిపివేస్తామన్నారు. ఈ తనిఖిలలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయ టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్ వార్లను తనిఖీ అధికారులుగా నియమించారు. పీహెచ్ విభాగం సుపరింటెండింగ్ అధికారి, గుంటూరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిహెచ్ విభాగం విజయవాడ వారు పట్టణంలో గల వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి శుభ్రపరిచే నిమిత్తం చర్యలు తీసుకున్నారు. మురుగు కాలువలకు దగ్గరగా ఉన్న పైపులైన్లను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుపై వార్డు ఏమినిటీ కార్యదర్శులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి యధావిధిగా తాగునీటి సరఫరా చేయలని ఆదేశించారు. తాగునీటి ద్వారా ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు వారం రోజుల పాటు కాచి చల్లార్చిన తాగునీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో మాధవి మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, చిల్లకల్లు, జయంతిపురం, అనుమంచిపల్లి గ్రామాల్లో వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న పలువురు రోగులు జగ్గయ్యపేట పట్టణంలోని గాంధీ, వెంకట సన్నీ, ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ముగ్గురు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోనూ, మరికొంత మంది వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ చికిత్స పొందుతున్నారు. షేర్ మహ్మద్‌పేటలో అతిసారకు కారణాలను ఇంకా అధికారులు నిర్దిష్టంగా చెప్పలేకపోతున్నారు. కలుషితనీరా, కలుషిత ఆహారమా అని తేల్చలేకపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లు, బావుల్లో కలవడంతో నీరు కలుషితమై వాంతులు, విరోచనాలకు గురైనట్లు ప్రాథమికంగా అధికారులు చెబుతున్నారు. మరోవైపు నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల కూడా అతిసార వ్యాపించినట్లు చెబుతున్నారు. గ్రామ సమీపంలోని ఊర భావి నుండి గ్రామానికి ప్రధానంగా నీటిని సరఫరా చేస్తున్నారు. దాని నుండి వచ్చే పైపులైన్ వాల్వ్ భూమికి సమాంతరంగా ఉండటంతో మురుగునీరు చేరి కలుషితమై ఉంటుందని చెబుతున్నారు.

పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

షేర్ మహ్మద్‌పేట గ్రామానికి గత పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారి పాలనలో ఉండిపోయింది. గ్రామానికి సరిగా నిధులు రాకపోవడంతో డ్రైనేజీలను ఆరు నెలకొకసారి శుభ్రం చేస్తున్నారు. దీంతో మురుగుకాల్వల్లో చెత్త పేరుకుపోయింది. గ్రామంతోపాటు మోడల్ కాలనీల్లోని డ్రైన్లను తీయకపోవడంతో రోడ్లపైకి డ్రైనేజీ నీరు చేరుతోంది. ఏదిఏమైనా అతిసారకు కారణాలపై స్పష్టత వచ్చేందుకు అధికారులు షేర్ మహమ్మద్ పేట గ్రామానికి సరఫరా అవుతున్న నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు.

బాధితులను పరామర్శించిన సిపిఎం నేతలు

జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలోపాటు పట్టణంలోని వెంకటస్వామి గాంధీ ఆస్పత్రిలో అతిసార బాధితులను సిపిఎం మండల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గ్రామాల్లో అతిసార నివారణపై అవగాహన కల్పించాలని కోరారు. నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అతిసార ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ మీరా సాహెబ్, రావెళ్ల శేషు, వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ ఆస్పత్రుల్లో అతిసార బాధితులకు చికిత్స

అతిసార వ్యాప్తితో శనివారం మరో 14 మంది ఆస్పత్రి పాలయ్యారు. జగ్గయ్యపేట పట్టణంలోని పలు ఆస్పత్రుల్లో వీరంతా చికిత్స పొందుతున్నారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన షేక్ అయేషా, కె.గౌతమ్, సిహెచ్.శేషమ్మ, డి.లక్ష్మీప్రసన్న, చిల్లకల్లు గ్రామానికి చెందిన ఎం సావిత్రి, ఎం.మహేంద్ర, ఎం.లోకేష్, డి.హాసిని, షేర్ మమ్మద్ పేటకు చెందిన వై.పిచ్చమ్మ, వత్సవాయికి చెందిన డి.గోపాలకష్ణ, టి.నరసింహారావు, టి.నాగేశ్వరరావు, టి.ప్రభావతి, జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన ఎం.విజయలక్ష్మి చికిత్స పొందుతున్నారు. పలువురు పట్టణంలోని వెంకట సన్ని, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వెంకటసన్ని ఆస్పత్రిలో అనుమంచిపల్లి గ్రామానికి చెందిన పొన్నెబోయిన నాగేంద్రమ్మ, జడ రేణుక, జగ్గయ్యపేటకు చెందిన షేక్ హుస్సేనీ, గాంధీ ఆస్పత్రిలో జగ్గయ్యపేటకు చెందిన డి.ఉమా, షేక్ వెంకటమ్మ చికిత్స పొందుతున్నారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని సబ్ సెంటర్, మండల పరిషత్ పాఠశాలల్లో రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో ఐదు బెడ్లను ఉంచి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నారు. షేర్ మహమ్మద్‌పేటకు చెందిన మదనబోయిన శ్రీను, మెట్టెల నరసమ్మలను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి, షేక్ అల్లావుద్దీన్, పసిడే హైమావతిలను తెలంగాణా రాష్ట్ర ఖమ్మం ఆస్పత్రికి తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. గ్రామంలో మరికొంతమంది మందులు తీసుకుని వెళుతున్నట్లు తెలిపారు.



అపరిశుభ్రంగా ఉన్న ట్యాంకు, ఆవరణ

మక్కపేటలో అతిసారతో వృద్ధురాలు మృతి

వత్సవాయి : మండలంలోని మక్కపేటలో అతిసారతో ఓ వృద్ధురాలు మృతిచెందింది. జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి సత్యవతి(70) గత నాలుగు నెలల క్రితం మక్కపేట గ్రామంలో నివాసం ఉంటున్న తన రెండో కుమార్తె ఎంద్రాతి మరియమ్మ వద్దకు వెళ్లింది. శుక్రవారం వాంతులు విరోచనాలు కావడంతో జగ్గయ్యపేట ప్రభుత్వాస్పతికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించింది. సత్యవతి కుమార్తె ఎంద్రాకి మరియమ్మ, మనవరాలు కీర్తి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సత్యవతికి నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భర్త రాములు రెండేళ్ల క్రితం చనిపోయాడు. సత్యవతి మతదేహాన్ని విజయవాడ నుండి వేదాద్రి గ్రామానికి తరలించారు. సత్యవతి మతితో మక్కపేట గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.



డ్రెయినేజీలో ఉన్న పైపులైన్ కనెక్షన్లు

పారిశుధ్యలేమి

వత్సవాయి : వత్సవాయి మండలం అనారోగ్యానికి గురైంది. మండల ప్రజలు మంచం పట్టారు. అతిసారతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయింది. మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. మండలంలోని మక్కపేట, డబ్బాకుపల్లి, చిట్యాల, మంగోల్లు, కాకరవాయి గ్రామాల్లో ప్రజలు అతిసార బారినపడి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తన కుమార్తె వద్దకు మక్కపేట వచ్చిన జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి సత్యవతి(70) మృతితో గ్రామస్తులు భయపడుతున్నారు. ఆమె కుమారెత ఎంద్రాతి మరియమ్మ (45), మనవరాలు కీర్తి (10) కూడా అతిసార బారినపడి జగ్గయ్యపేటలో చికిత్స పొందుతున్నారు. చిట్యాలకు చెందిన సిహెచ్.మహా లక్ష్మయ్య, కాకరవాయి గ్రామానికి చెందిన పి.దివ్యశ్రీ, మంగోల్లు గ్రామానికి చెందిన షేక్ నాగూర్, డబ్బాకుపల్లికి చెందిన కందుకూరి నాగలక్ష్మి (35), దేశపాలెం గ్రామంలో ఒకరు అతిసారతో బాధపడుతూ జగ్గయ్యపేటలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్తులు అతిసార, విష జ్వరాలు చుట్టుముట్టాయి. డ్రైన్లు అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షం నీరు పారే అవకాశం లేకుండా పోతోంది. ఇంత వరకు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు బ్లీచింగ్ కూడా చల్లలేదు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయడంలేదు. రోడ్ల పరిశుభ్రత కనుమరుగైపోయింది. గ్రామాల్లో డ్రైనేజీలు నిండిపోయి దుర్గంథం వెదజల్లుతున్నాయిన, మురికి నీరు ప్రవహించడంలేదని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఇందుకుపల్లి, లింగాల, మునేటి నుండి సరఫరా అవుతున్న మంచినీటి పైపులైన్లను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. లీకులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి : సిపిఎం

మక్కపేట, డబ్బాకుపల్లి, చిట్యాల, కాకరవాయి, మంగొల్లు, దేశ్‌పాలెం తదితర గ్రామాల్లో అతిసార బాధితులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం సిపి ఎం మండల కార్యదర్శి తమ్మి నేని రమేష్, సీని యర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంత రావు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

● స్పందించని అధికారులు



ప్రజాశక్తి-గన్నవరం : మండల కేంద్రమైన గన్నవరం గ్రామంలో ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు నిర్లక్ష్యం స్థానిక ప్రజల పాలిట శాపంలా మారుతుంది. ఫుట్ పాత్ లను అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్న వారు కొందరైతే అదే ఫుట్ పాత్ లను తమ వ్యాపార అవసరాలకు పూర్తిగా వినియోగించుకుంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రభుత్వాధికారులు ఎవరు స్పందించకపోవడంతో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతూ శాశ్వతంగా నిర్మాణాలు చేపట్టారు. పంచాయతీ, రెవెన్యూ, పోలీసులు ఈ వ్యవహారంపై దృష్టిసారించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వాధికారులు అవి కల్పించకపోగా ఉన్న సౌకర్యాలను నిర్వీర్యం చేసేలా కొందరు ప్రయత్నిస్తున్న ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వాధికారులకు లంచాల రూపంలోనూ, గిఫ్ట్ ల రూపంలోనూ కొంతమంది బడాబాబులు మామూళ్ళు చెల్లించడంతోనే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గన్నవరం ఫుట్ పాత్ లను రక్షణకు ప్రభుత్వ అధికారులు రక్షణ కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

వెనిగండ్ల రాముకు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము రికార్డు మెజార్టీతో విజయం సాధించడంతో శనివారం అమరావతి రైతులు స్వాగతం పలికి రాముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండోరోజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతులు ఘన స్వాగతం పలికి ప్రత్యేకంగా అమరావతి దగ్గర మందడం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రోత్సాహం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో తతీయ స్థానం సాధించిన పి మను బాలాజీకి గుడివాడ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ 20 వేల రూపాయలు ప్రోత్సాహ బహుమతిని శనివారం అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాదల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్రంలో మతతత్వ బిజెపిని ఓడించి ఒంటరి చేసేందుకే ఇండియా వేదికతో కలిసి ఎన్నికలలో పోటీ చేసామని సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో శనివారం సిపిఎం మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీం వల్ల అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి బలం తగ్గిందని ఇండియా వేదికని దేశ ప్రజలు ఆదరించారని అన్నారు. కేంద్రంతో పొత్తులో ఉన్నటువంటి టిడిపి జనసేన మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలను తీసుకురావాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శాశ్వత రాజధాని ఏర్పాటుకు చట్టబద్ధత కల్పించాలని సూచించారు. వైజాగ్ స్టీల్ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా నిలిచి ప్రైవేటీకరణను ఆపి ప్రభుత్వమే నడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు బండారు కోటేశ్వరరావు, మాతంగి లక్ష్మయ్య, బొంతు నాగార్జున, దేవు రామలక్ష్మి, లంకపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

వరినాట్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఖరీఫ్ సీజన్ కు ఉయ్యూరు మండల పరిధిలో వరినాట్లు ప్రారంభమయ్యాయి. గండిగుంట గ్రామపరిధిలో రైతు వెలగపూడి వేణుబాబు పొలంలో శనివారం వరినాట్లు ప్రారంభించారు. బోరు సౌకర్యం ఉన్నవారు గతనెలలో నారుమడులు పోసి పెంచి మూడు వారాల వృద్ధి తరువాత నాట్లు ప్రారంభించారు. నవంబరు, డిసెంబరు నెలల్లో పంట చేతికొచ్చే తరుణంలో తుపానులు, వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోవడం ప్రతియేటా జరుగుతున్న నేపథ్యంలో జూన్నెలలో నాట్లువేసి ప్రకృతి వైపరీత్యాల నుంచి తప్పించు కునేందుకు పాకులాడుతున్నారు. వర్షాలు ప్రారంభంకాగా కాల్వల ద్వారా నీరు వదిలితే రైతులందరు పంటచేతికొస్తున్న సమయంలో ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా ఉంటామని రైతులు ఆశపడుతున్నారు.



గండిగుంట పరిధి వరినాట్లు వేస్తున్న కూలీలు



నియామకపత్రాలు అందిస్తున్న దృశ్యం

జాబ్‌మేళాలో 53 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ జాబ్ మేళా లో దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొన్నారని, వారిలో 53 మంది అభ్యర్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



పుట్టలో పాలుపోస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి జగడం కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జస్టిస్ సుమతి ని ఆలయ డిప్యూటీ కమీషనర్ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

విమానాశ్రయంలో జగన్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి శనివారం గన్నవరం విమానాశ్రయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీడ్కోలు పలికారు. కడప వెళ్ళేందుకు భార్య వైఎస్ భారతి తో కలిసి ఆయన కారులో విమానాశ్రయానికి వచ్చారు. ఇక్కడ నుండి విమానంలో కడప వెళ్లారు. జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌసాని, ఇతర నాయకులు ఆయనకు వీడ్కోలు పలికారు.



జగన్ కి వీడ్కోలు పలుకుతున్న నాయకులు

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం : సిఐ



మాట్లాడుతున్న సిఐ నవీన్ నరసింహమూర్తి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మాదకద్రవ్యాలు యువతి,యువకుల జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని హనుమాన్‌జంక్షన్ సిఐ నవీన్ నరసింహ మూర్తి అన్నారు. శనివారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో 'మాదకద్రవ్యాల వినిమయం దుష్ఫలితాలు' అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ కె వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసింహ మూర్తి మాట్లాడారు. యువత ను తొందరగా ఆకర్షించేవి, సరదాగా అనిపించేవి సిగరెట్, మద్యం అన్నారు. వీటి ఆకర్షణ అనంతరం పలు రకాల వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు అని అన్నారు. వాటిలో ప్రధానమైనవి గంజాయి, క్రొకెయిన్, గుట్కా, బ్రౌన్ షుగర్ లాంటివి అని వీటికి ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. దీని వల్ల జరిగే నష్టాన్ని గ్రహించే సమయానికి కుటుంబాలే కుదేలవుతున్న పరిస్థితి చూస్తున్నామన్నారు. కనుక ఈ విషయాలపై అవగాహనతో ఉండి సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ జనార్దన్, ఆత్కూరు ఎస్ ఐ పైడి బాబు , కళాశాల డిప్లొమా ప్రిన్సిపాల్ డాక్టర్ జి మురళి కృష్ణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి శ్రీహరిబాబు పాల్గొన్నారు.



ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న కళ్యాణ్

ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు: మే నెలలో చేసిన పనులకు బకాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ జిల్లా ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కంభంపాడు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి అక్కడ ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు మే నెలలో చేసిన పనులకు ఇప్పటి వరకు డబ్బులు రాలేదని, కొన్ని గ్రామాల్లో వంద రోజులు పూర్తికాకుండానే పనులు ఆపేస్తున్నారని పని ప్రదేశాల్లో తమకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని రోజుకు కూలి రూ.300 కూడా రావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులు పెంచాలని, రోజువారి కూలీ రూ.600లకు తగ్గకుండా చూడాలని పని ప్రదేశాల్లో కనీస వసతులైన తాగునీరు టెంట్లు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మెట్లు పొన్నెబోయిన కళ్యాణ్ డి.కల్పన, బి.పద్మ టి.నాగ గౌరి కార్మికులు పాల్గొన్నారు.



పనులు చేయిస్తున్న కమిషనర్ హేమ మాలిని

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో పారిశుధ్యంపై మున్సిపల్ కమిషనర్ హేమమాలిని ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రకారం ప్రత్యేకంగా పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో పలు ప్రదేశాల నందు మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో మునిసిపల్ కమిషనర్ హేమ మాలిని శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా 2వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రత్యేక టీం పనులను పరిశీలించారు. డ్రెయిన్ల వద్ద నున్న మంచినీటి పైప్‌లైన్లు తొలగించి విడిగా ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రెయిన్‌లో తీసిన పూడికను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టణంలో 11,14,18,19 వార్డుల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. ఎంఎల్‌ఆయిల్, ఆయిల్ బాల్స్ వెక్టార్ కంట్రోల్ ప్రకారం వేయించాలని ఆదేశించారు. కాల్వల్లో దోమల మందు పిచికారి చేయించడంతో పాటు సున్నం, బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నందిగామ : ఐతవరం వద్ద జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం... అనాసాగరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మెల్లంపూడి నరసింహారావు (51) స్వగ్రామం నుండి సైకిల్‌పై కంచెల వద్ద పొలానికి వెళ్తుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తులు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో నరసింహారావు డివైడర్ ఢీకొని మృతి చెందాడు. మృతుడు నరసింహారావుకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మరుపిళ్ల చిట్టి స్కూల్లో కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మరుపిళ్ళచిట్టి స్కూల్లో కార్పొరేటర్ స్కూల్‌లో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు శుక్రవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఎయిడెడ్ ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెరిపించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఆర్‌సిఎం స్కూలుకు ఎయిడెడ్ ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ నగరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం పెరుగుతున్న నిత్యవసర కూరగాయల ధరలు కనుగుణంగా నాణ్యత పెంచే విధంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. పాఠశాలల్లో భోజనశాల, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నగరంలో రద్దు చేసిన ఎయిడెడ్ కాలేజీలను గతంలో వలే ఎయిడెడ్



బ్యాగ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సత్యబాబు, ప్రధానోపాధ్యాయులు

కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బారావు, రంగారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు హలీం భీ, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కస్తూరి సీతారామయ్య స్కూలు హెచ్‌ఎం జే అరుణకుమారి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్ర కీలాద్రి పౌర్ణమి సందర్భంగా శని వారం ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు, ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందిచే ఈరోజు ఉ.05.55 గంటల సమయంలో శాస్త్రోక్తముగా పూజలు నిర్విహించి, ఆలయ ఈవో కె.ఎస్. రామరావు గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషముగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథంలో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న అధికారి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి, దుర్గమ్మను దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ శాఖ



స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల. ఐసిడియస్ ప్రాజెట్ పరిధి లో కంచికచర్ల మండలం పెండ్యాలలో అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం



కంచికచర్ల అంగన్వాడీలో...

సిడిపిఒ భాగ్యరేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సూపర్వజర్ కరీమ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తల్లిదండ్రులు సహకారం అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నందిగామ : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు కేత వీరుని పాడు అంగన్వాడీ కేంద్రాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ భాగ్య రేణుక సూపర్వైజర్ వెంకట్ రావమ్మ కార్యకర్తలు మల్లేశ్వరి ఎలిజిబెత్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూపూడి గ్రామ మాజీ సర్పంచ్ సాక్షి దినపత్రిక రిపోర్టర్ బాబు సతీమణి అవుటి రమాదేవి ఈ నెల 16న స్వర్గస్తులైన సంగతి విదితమే. శనివారం నాడు కిలేశపురం గ్రామంలో ఆధరణ కూడిక ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం జర్నలిస్టులు పాల్గొని ఆమెకి నివాళులర్పించారు. సర్పంచ్ గానూ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహిళా సర్పంచిగా గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

పేకాట రాయుళ్లపై కేసు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.11020 లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ యు.పాపారావుకు అందిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి దాడి చేశారు. మూలపాడు పొలాల్లో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రమౌళికి నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని అయ్యప్ప నగర్‌కు చెందిన కర్నాటి చంద్రమౌళి శనివారం మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను టిడిపి జిల్లా అధ్యక్షులు రఘురాం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించి కుటుంబ



నివాళులర్పిస్తున్న నెట్టెం రఘురాం

సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరూఢచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండో రోజు శనివారం ఉదయం స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచము, అగ్ని ప్రతిష్ట, నవకుంబ స్థాపన ధ్వజారోహణ కార్యకమాలు, సాయంత్రము నిత్యహోమం, తదితర హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, పాల్గొన్నారు.

వార్షిక ముగింపు ఉత్సవాలు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ మునేటి తీరమున పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి నిలయంలో ఉన్న శ్రీకనకదుర్గ, శ్రీ కనకమహాలక్ష్మి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల వార్షిక మహోత్సవాలలో భాగంగా జరుగుతున్న శ్రీరాజశ్యామల సహిత రుద్ర యాగ మహోత్సవము ముగింపు సందర్భముగా శనివారం మహా పూర్ణాహుతి, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి మరియు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల శాంతి కళ్యాణ మహోత్సవము ఆలయ అర్చకులు రాజేష్ శర్మ కమిటీ సభ్యులు నిర్వహించారు. అన్న సమారాధన జరిగినది.



ఛానల్ ఆవిష్కరణలో పాల్గొన్న సభ్యులు

యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఫోరం ఫర్ డెమాక్రసీ యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరించారు. ఫోరం ఫర్ డెమాక్రసీ రాష్ట్ర ఫౌండర్ కూరగంటి హనుమంతరావు 55వ జన్మదిన వేడుకల సందర్భంగా న్యాయ, రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన కర్త జుజ్జవరపు కాళేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఫోరం ఫర్ డెమాక్రసీ యూట్యూబ్ ఛానల్‌ఆవిష్కరించారు. పరిపాలన రెండు మూడు కులాలకే పరిమితం కాకుండా సామాజిక పరంగా అన్ని కులాలకు అందాలని కోరారు.

కెకె సర్వే అధినేతకు సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్డీఏ కూటమి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందని తన సర్వే ద్వారా తెలియజేసిన కేకే సర్వీసెస్ అధినేత కేకేని జనసేన ఆంధ్ర జోన్ కన్వీనర్, పశ్చిమ నియోజకవర్గ నాయకులు బాడిత శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కేకే ప్రోగ్రాంలో ఘనంగా సత్కరించారు. శనివారం నగరంలో ఓ హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేకే, బాడిత శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజానాడిని గమనించి తాము తమ సర్వే రిపోర్టును ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వై.సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, జనసేన లీగల్ సెల్ మెంబర్ గంజి పవన్, జనసేన విజయవాడ కార్యదర్శి శనివారపు శివ, జనసేన 34 డివిజన్ అధ్యక్షులు రవిశంకర్, పలువురు ప్రముఖులు కేకేని సత్కరించడం జరిగింది.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామం చెరువు కట్ట రోడ్డులో లారీ క్లీనర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కంచికచర్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు ఒంటి పులి మల్లేశ్వరరావు (26) లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం, కుటుంబ ఖర్చులు నిమిత్తం అప్పులు చేయడం, అప్పులు తీర్చలేని పరిస్థితి రావడంతో శుక్రవారం గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వాలు తరలించగా చికిత్స పొందుతూ మల్లేశ్వరరావు శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం టిడిపి సీనియర్ నాయకుడు నన్నపనేని లక్ష్మీనారాయణ రూ.5వేలు అందజేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం సత్యనారాయణపురం గ్రామ పరిధిలో గల అమ్మ – నాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు, ఇందుమతి దంపతుల మనవడు ఎన్‌ఆర్ఐ పుల్లగూర తారూష్ జన్మదినోత్సవం పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. అమెరికాలో ఉంటున్న పుల్లగూర కళ్యాణ చక్రవర్తి, శిల్పా దంపతులు వారి కుమారుడు పుట్టిన రోజు పురస్కరించుకొని, వద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఎన్.పెదబాబు, ఎస్.సోమశేఖర్, వెంకటప్పయ్య, చంద్రశేఖర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి

ప్రజాశక్తి-గన్నవరం : ఖరీఫ్‌లో రైతులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి ఆదేశించారు. శనివారం గన్నవరంలోని వ్యవసాయ శాఖ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గన్నవరం, ఉంగుటూరు బాపులపాడు, ఉయ్యూరు, పమిడిముక్కల మండలాల్లోని వ్యవసాయ అధికారులు, నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో వరి సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు విధిగా అందించాలన్నారు. మంచి విత్తనాల ఎంపిక, సాగు బడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, భూ సాంద్రత పెంచడానికి పాటించాల్సిన పద్ధతులు, అవసరానికి మించి ఎరువులు వాడకుండా చూసే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. రైతుల వద్దకే అధికారులు వెళ్లే విధానం పాటించాలన్నారు. సబ్సిడీ విత్తనాలు ఎరువులు, అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా పిఎం కిసాన్, ఈ క్రాఫ్ట్ నిర్వహించడంలో పాటించాల్సిన పద్ధతులను వివరించారు. అనంతరం ఎరువుల షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి చట్ట ప్రకారం నిర్ణయించిన ధరలకు ఎరువులు, పురుగుమందులు విక్రయించాలన్నారు. ప్రతి ఒక్కరికి బిల్లులు ఇవ్వాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు, పురుగుమందుల ధరల విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుందని ప్రతిఒక్క వ్యాపారి గమనించాలన్నారు. రైతులను మోసగించి పనులు చేస్తే ఇబ్బంది పడతారని చెప్పారు. ఈ సమావేశంలో డిడి మనోహర్ రావు, ఏడిఏ మహీధర్, వ్యవసాయ శాఖ గన్నవరం ఏడిఏ తోటకూర శ్రీనివాసరావు, ఏవో లక్ష్మీ తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

24న జిఎంసిలో గ్రీవెన్స్

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజల నుండి అందే ఫిర్యాదులు, ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రస్ సిస్టం..పిజిఆర్ఎస్)ను ఈనెల 24న జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని, సదరు కార్యక్రమంలో నగరపాలక సంస్థ వివిధ విభాగాధిపతులు, అధికారులు పాల్గొంటారన్నారు. కావున నగర ప్రజలు తమ స్థానిక సమస్యపై పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు, ఫిర్యాదులను అందించవచ్చని, వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



ఘంటసాలలో...



గన్నవరంలో...

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో దేవరకోట మండల పరిషత్ ప్రాథమిక ఏ ఏ. పాఠశాలకు ఎన్నారై దోనేపూడి సాయి వారి తల్లిదండ్రులైన దోనేపూడి మునీశ్వరమ్మ, దోనేపూడి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ సంవత్సరానికి సరిపడా నోటు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులను శనివారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. శివశంకర్, గ్రామ సర్పంచి మద్దాల వెంకటేశ్వరావు, దోనేపూడి మురళీకష్ణ, ఎం శారద, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్పి మురళి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దరమే ప్రభుత్వ లక్ష్యమని రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అన్నారు. శనివారం బాపులపాడు మండలం రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంపిటిసి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.గ్లోరీ స్వర్ణలత తో కలిసి పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్ మరియు కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, గ్రామ ప్రముఖులు కసుకుర్తి రాధాకష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కొనసాగిన ప్రజాదర్బార్

ప్రజాశక్తి-తాడేపల్లి : అమరావతి కరకట్టపై గల తన నివాసంలో మంత్రి నారా లోకేష్ శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. అనేక మంది నుంచి వినతులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా అనేక సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తా మని చెప్పారు.

అతిసారపై ప్రజలకు అవగాహన ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి మంగళగిరి : అతిసార కేసుల నియంత్రణ చర్యల్లో భాగంగా వ్యక్తిగత పరి శుభ్రతపై ప్రజల్లో అవగాహన తప్పనిసరి అని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ శనివారం తెలిపారు. రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో సీజనల్‌గా వచ్చే వ్యాధులు, వాటి లక్షణాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. డయేరియా వంటి వ్యాధులపై నగర ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విరోచనాలు, అధిక వాంతులు, నీరసం అవడం, పొత్తి కడుపు నొప్పి, డీహైడ్రేషన్ (గొంతు ఆరిపోవడం) డయేరియా లక్షణాలని కావున ఎవరు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియ చేశారు. ప్రజలు తమ పరిసర ప్రాంతంలో తాగు నీళ్ల రంగు మారటం పరిశుభ్రంగా లేక పోవటం వంటివి గుర్తించిన యెడల తక్షణమే సంబంధిత సచివాలయం లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించినచో తక్షణం పరిష్కార చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే హెల్త్ సెక్రెటరీ లకు , ఇంజనీరింగ్ సిబ్బందికి తాగునీటి సరఫరా పై మరియు సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకొను చర్యల పై ఆదేశాలు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. నివాస గృహాల్లో నిల్వ ఉంచిన నీటిలో, పూల కుండీలలో దోమల లార్వా పెరిగి డెంగీ, మలేరియా వచ్చే ప్రమాదం ఉందని, కావున నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి : కలెక్టర్



ప్రజాశక్తి-గుంటూరు : గర్భస్థలింగ నిర్ధారణ చట్టంపై డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్‌లో రిజిస్టర్ అయ్యే కొత్త స్కానింగ్ సెంటర్లు, రెన్యువల్ స్కానింగ్ సెంటర్లను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించి తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 283 గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు వున్నాయని, వాటిలో నాలుగు రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం, 12 మాడిఫికేషన్ కోసం, రెండు క్యాన్సిలేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే క్రొత్తగా తొమ్మిది స్కానింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని, వాటిని కమిటీ సభ్యులు, ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పురుష, స్త్రీ నిష్పత్తి (1000:952) ఎక్కువుగా నమోదు అయిన తెనాలి డివిజన్‌లోని 25 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. కానీ సదరు ఆపరేషన్‌లో ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి, ఎల్.అరుణ పాల్గొన్నారు.



రామకోటేశ్వరావు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పిస్తున్న సింహాద్రి రమేష్ బాబు

రామకోటేశ్వరరావు వర్ధంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మాజీ జడ్పిటిసి కడప రామ కోటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద రామకోటేశ్వరరావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లి శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, జిల్లా రైతు విభాగం నాయకులు సామర్ల రాముడు, పరుచూరి శ్రీనివాసరావు, పర్చూరు గోవర్ధన కొండవీటి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి. స్థానిక నిమ్మల తోటలోని సీయోను వద్ధాశ్రమానికి మోపిదేవి మండలం పెదప్రోలు కు చెందిన డోకిపర్తి సురేష్ శైలజ దంపతుల రెండవ కుమారుడు జై క్రీత్ పుట్టినరోజు సందర్భంగా శనివారం వద్ధాశ్రమమునకు నిత్యావసర సరుకులను ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావుకు అందజేశారు

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి మంగళగిరి : : రాష్ట్రానికి చెందిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు బీసీ యువనేత కింజరపు రామ్మోహన్ నాయుడును కేంద్ర మంత్రి గా నియమించుటలోను, ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను పాల నా రంగంలోని, ఉన్నతోద్యోగుల నియా మకాలలో సమర్థత-నిజాయితీలకు పట్టంగట్టి, సామాజిక న్యాయాన్ని కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాటించారని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు. మంత్రివర్గ నియామకంలోనూ, బలహీన వర్గాలకు కీలకమైన శాఖలను కేటాయించారన్నారు. గత ప్రభుత్వంలో ఎంతోమంది సమర్ధులైన, నిజాయితీ పరులైన అధికారులను పక్కనపెట్టి, కేవలం తమ వర్గం వారని,తమ అనుయాయుల సిఫారసుల మేరకు పాలనా రంగం లో ఉన్నతాధికారుల నియామకం జరపడం వల్లనే,జగన్ పాలన అసమర్ధతతో, అవినీతి అక్రమాలతో సాగిందన్నారు. ప్రజలందరికీ సామాజిక న్యాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని శంకరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.





విద్యుత్ మంత్రికి అభినందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను పలువురు అభినందించారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలిచ్చి మెమొంటో బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉద్యోగులు రాష్ట్రానికి వెన్నెముక అన్నారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ కోసెట్టి అప్పారావు, ఈపీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు కే.సాయి బాబా, తదితరులు కలిసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసిన శంకర్రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షునితో కలిసి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్లారావు

మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ ఆలమండ ఎల్లారావు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు వారి స్థాయిని బట్టి వారు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు పథకాలను రూపొందించినట్లు ఆయన వివరించారు. మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఉద్దేశించి సొసైటీ చైర్మన్ ఎ.ఎల్లారావ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, వర్గాల మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఈ సొసైటీని స్థాపించినట్లు తెలిపారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను పొదుపు సంఘాలకు రుణాలుగా అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో లక్ష మంది మహిళలకు రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. తమ సొసైటీలోని సభ్యులు ఖాతాలను సులువుగా ఫోన్ ద్వారా చేసుకునే విధంగా పీపుల్స్ కనెక్ట్ అనే యాప్‌ను రూపొందించి ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సొసైటీ కోశాధికారి ఎ.జోత్స్న మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా ప్రత్యేకంగా మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాపులర్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ చుక్కపల్లి అరుణ్ కుమార్, జీవి సాంబశివరావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తిరువూరు :

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కి పూర్తిగా దగ్ధమైన హోటల్ యాజమాన్యానికి ప్రవాసాంధ్రులు ఆర్థిక సహాయం అందజేశారు. తిరువూరు శ్రీనివాసా థియేటర్ సెంటర్ సమీపంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి కేరళ హోటల్ సామాన్లతో సహా పూర్తిగా కాలిబూడిదయ్యాయి. తిరిగి హోటల్ పునర్నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న యజమాని సజీవన్ పరిస్థితులు చూసిన మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు అమెరికాలో ఉంటున్న తన బంధువు గంధం నాగేశ్వరరావు భార్య శిరీష ద్వారా రూ.20,800 ఆర్థిక సహాయం చేయించారు. ఈ సొమ్మును వెంకటేశ్వరరావు గుళ్లపల్లి ఫౌండేషన్ సభ్యులు గుళ్లపల్లి వెంకటరత్నంతో కలిసి శనివారం సజీవన్ దంపతులకు అందజేశారు.

ఉల్టా...పల్టా..

వీక్షణం

విజయవాడ నగరపాలక సంస్థలో ఓ విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం జరిగిన 2024 సాధారణ ఎన్నికలు నగరపాలక సంస్థ పరిపాలనపై కూడా ప్రభావం పడింది. అటు రాష్ట్రంలో ఇటు నగరపాలక సంస్థలో రాజకీయ పరిస్థితులు ప్రభావం అంతా ఉల్టా అయింది. అటు రాష్ట్రంలో ఇటు విఎంసిలోని అధికార వైసిపికి నిన్నటి వరకు ఎదురు లేదు. కానీ నేడు ఆ స్పీడ్‌కు బ్రేక్ పడినట్లయింది. నగరపాలక సంస్థలో అధికార వైసిపికి 49 మంది కార్పొరేటర్లు ఉన్నారు. టిడిపికి కేవలం 13 మంది మాత్రమే ఉన్నారు. అయితే ఇదే క్రమంలో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చింది. 11 సీట్లకే పరిమితం అయిన వైసిపికి రాష్ట్రంలో రాజకీయంగా కోలుకోలేని దెబ్బతగిలింది. ఇటువంటి పరిణామాలు సహజంగానే రాజధాని కేంద్రంగా ఉన్న విజయవాడ నగరపాలక సంస్థపై కూడా ప్రభావం చూపుతున్నాయి.

నిన్నటి వరకు కౌన్సిల్‌లో వైసిపి పరిస్థితి

విపక్షాల (టిడిపి, సిపిఎం)కు ఏ మాత్రం విలువ, ప్రాధాన్యత ఇవ్వకుండా నల్లేరు మీద నడక అన్నట్లుగా అడ్డగోలు నిర్ణయాలు చేస్తూ... విఎంసి కౌన్సిల్ పూర్వ వైభవానికి మచ్చ తెచ్చే రీతిలో సాధారణ ఎన్నికలకు ముందు వరకు కూడా అధికార వైసిపి కౌన్సిల్‌లో వ్యవహరించింది. అజెండాలోని విలువైన అంశాలపై కనీసమైన చర్చకు కూడా తావివ్వకుండా, వైసిపి మాజీ ఎమ్మెల్యేల కనుసైగల నడుమ ... విపక్ష సభ్యుల నోరునొక్కి...నిమిషాల వ్యవధిలోనే ఏకపక్షంగా ఆమోదించేసుకున్న సందర్భాలు గత మూడేళ్లలో కోకొల్లలు. విఎంసికి చెందిన విలువైన ఆస్తులు, ఆదాయ వనరులను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని, మార్గదర్శకాలు విడుదల చేసిందనే పేరుతో అప్పటికప్పుడే 88 కె కింద కౌన్సిల్‌లో చివరి నిమిషాల్లో ప్రవేశపెట్టి రెండో కంటికి కూడా తెలియనీయకుండా, కనీసంగా ప్రతిపాదనల కాపీలను సభ్యులకు కూడా పంపిణీ చేయక ముందే ఆమోదించేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. కౌన్సిల్ చేసిన తీర్మానాలు...రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎన్ని పరిష్కారం అయ్యాయి...మరెన్ని పెండింగ్‌లో ఉన్నాయి...ఆయా పద్దుల కింద ప్రభుత్వం నుంచి నగరపాలక సంస్థకు నిధులెంత రావాలి, వాటిపై రాజకీయ పరమైన నిర్ణయాలు ఏమేమి చేయాలనే కనీసమైన చర్చ అటు కౌన్సిల్‌లోకానీ...ఇటు అధికార వైసిపిలో మచ్చుకైనా జరిగేది కాదని స్వయంగా అధికారపార్టీ కార్పొరేటర్లే బహాటంగా వ్యక్తం చేస్తుండేవారు. కౌన్సిల్‌ను గాడిలో ఉంచడానికి... కార్పొరేటర్ల అభిప్రాయాలను నివృత్తి చేసే రీతిలో అధికార వైసిపి మాజీ ఎమ్మెల్యేలు కానీ...ఆపార్టీ నేతలు గడిచిన మూడేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క సమావేశం కూడా నిర్వహించిన పాపాన పోలేదు. కాకపోతే ..."కౌన్సిల్‌లో ఏక్‌దిన్ సుల్తాన్" అన్నట్లు అన్నింటికీ ఆయనే అన్న పద్ధతిలో అధికార వైసిపి ఫ్లోర్‌లీడర్ వ్యవహారశైలిపై అధికార వైసిపి కార్పొరేటర్ల నుంచే అనేక విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి అందరికీ తెలిసిందే.

నేటి పరిస్థితి...

అయితే మారిన రాజకీయ నేటి పరిస్థితుల్లో కౌన్సిల్‌లో వైసిపికి ముక్కుతాడు వేసినట్లుగా తయారైంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే అధికార వైసిపిలో అయోమయం నెలకొన్నది. ఆపార్టీలో ఉండే కార్పొరేటర్లు ఎంత మంది...విపక్షంలోకి జంపింగ్ చేసేదెందరు అనే దిశగా చర్చోప చర్చలు నడుస్తున్నాయి. అత్యంత కీలక పదవుల్లో ఉన్న వారు సైతం అధికారపక్షంలో ఎంత వరకు ఉంటారనేది చెప్పలేని పరిస్థితి..ఈ దిశగా ఇప్పటికే మంతనాలు కూడా జరుపుతున్నట్లు జోరుగా చర్చ నడుస్తుంది. మూడు నియోజకవర్గాల పరిధిలో వైసిపి నుంచి ఇతర పార్టీల్లోకి జంప్ చేయడానికి క్షేత్ర స్థాయిలో అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం.గత ప్రభుత్వం తీసుకొచ్చిన యాక్ట్ ప్రకారం... నాలుగేళ్ల వరకు మేయర్ పదవికి ఎటువంటి ఢోకాలేదని మేయర్ రాయన భాగ్యలక్ష్మీ బయటకు ధీమా వ్యక్తం చేస్తున్నా ...రాబోయే రెండేళ్లలో ఈ కౌన్సిల్‌ను ఎలా నడపాలనే దిశగా లోలోపల ఆమె మధన పడుతున్నట్లు తెలిసింది.

- రాజు

చిత్రకారిణి ఆరాధ్యకు కళారత్నం అవార్డు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం భవానీపురం హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన ప్రముఖ చిత్రకారిణి బొండా ఇందిరా ఆరాధ్యకు ఉత్తరప్రదేశ్‌లోని బరేలికి చెందిన ప్రతిష్టాత్మకమైన కళా రత్నం అవార్డు లభించింది. శనివారం పోస్టు ద్వారా ఈ అవార్డును ఆమె అందుకున్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పిగా పేరుపొందిన బొండా జగన్మోహనరావు కుమార్తె అయిన బొండా ఇందిరా ఆరాధ్య చిన్నతనం నుంచి చిత్రకళ పట్ల ఎంతో మక్కువతో అనేక చిత్రాలను వేశారు. తన తండ్రి మార్గదర్శకత్వంలో చిత్రాలను గీయడంలో మెలకువలను సాధించి స్వయం కృషితో అనేక చిత్రాలను గీసి పలువురు ప్రశంసలను పొందారు. చిత్రకారిణి ఇందిరా ఆరాధ్యకు గత ఏడాది 2023లో కళా రత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్ లభించడం జరిగింది. అలాగే గతంలో 2017వ సంవత్సరంలో 27ఆర్ట్ పాయింట్ వారి గోల్డ్ మెడల్‌ను ఆమె గెలుపొందారు. వీటితో పాటుగా అనేక సంస్థల నుంచి ఆమె అవార్డులను సాధించడం విశేషం. కాగా ఇందిరా ఆరాధ్యకు కళా రత్నం అవార్డు లభించడం పట్ల పలువురు చిత్రకారులు ఆమెకు అభినందనలు తెలిపారు.



కళారత్నం అవార్డుతో బొండా ఇందిరా ఆరాధ్య

పరిశ్రమలపై అవగాహన పెంచాలి

ఎపి ఉన్నత విద్యాశాఖాధికారి సూర్యచంద్రరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి పరిశ్రమల స్థాపన, వ్యవస్థాపకత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ అండ్ సీఈవో ఆచార్య డీ సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఇండియన్ స్టార్టప్స్ - సమస్యలు - సవాళ్లు - అవకాశాలు' అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు ఆచార్య డీ సూర్యచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి ప్రపంచ వ్యాపితంగా అనూహ్యమైన అభివృద్ధి, మంచి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ ఆచార్యులు డాక్టర్ డీ భానుశ్రీరెడ్డి మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి యువతలో మరింత అవగాహన తీసుకురావాల్సిన అవసరముందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ వ్యాపితంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు పాల్గొని తమ పత్రాలను సమర్పించారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, సదస్సు కన్వీనర్ అరుణ్‌కుమార్, విభాగాధిపతులు హేమంత్‌కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

44వ డివిజన్‌లో శానిటరీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : 44 డివిజన్‌లోని నూతనంగా నిర్మించిన శానిటరీ కార్యాలయాన్ని పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శానిటరీ కార్యాలయం ద్వారా ప్రజలు పారిశుధ్య సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రకటించారు. అధికారులు 24/7 ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కూడా ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, జోనల్ కమిషనర్ కీర్తన, ఈఈ సామ్రాజ్యం, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, మైలవరపు దుర్గారావు, జనసేన 44వ డివిజన్ అధ్యక్షురాలు మల్లెపు విజయలక్ష్మి, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పాల్గొన్నారు.



శానిటరీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సుజనా

ఇంద్రకీలాద్రిపై సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ధర్మ పథంలో భాగంగా ఇంద్రకీలాద్రి దుర్గగుడి మహామండపం ఆరో అంతస్తులోని కళావేదికపై శనివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. నృత్యాంజలి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు హరి లోకేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు యాత్రికులను ఆకట్టుకున్నాయి. మహా గణపతిం, ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రమ్, మూషిక వాహన, చంద్రశేఖరం, అదిగో అల్లదిగో, బేరి యశోద, సుధామయి, పరమ శివ వాచ్‌కమా, బ్రహ్మాంజలి, క్షీరాబ్ధి కన్యకరు, హిమగిరి తనయే, ఒక సరి ఒక పరి, నిగమ నిగమచిత, అన్నపూర్ణే, కామాక్షి స్తోత్రం, మహిషాసుర మర్ధిని స్తోత్రంకు నృత్యాంజలి మ్యూజిక్ అండ్ డాన్స్ కళా బృందం చేసిన కూచిపూడి నృత్యాలు అబ్బుర పరిచాయి.

జిఎన్‌ఆర్‌ఎంసి హైస్కూల్లో బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం :

విద్యార్థులను విద్యలో రాణించేలా కృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ సుజన చౌదరి స్పష్టం చేశారు. ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని తెలిపారు. రామరాజ్యనగర్‌లోని గొల్లపల్లి నాగేశ్వరరావు మున్సిపల్ కార్పోరేషన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పుస్తకాల కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల అభివద్ధికి, విద్యాభివద్ధికి కట్టుబడి ఉన్నాయని అన్నారు.